# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-09-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. స్వదేశీ కొనుగోళ్ల ద్వారా దేశం ఆర్థిక స్వావలంబన సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు.**

**2. ఆంధ్రప్రదేశ్‌లో వరద నిర్వహణ వ్యవస్థ ద్వారా నీటి వనరులను పూర్తిగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.**

**3. మూసీ నదిని సుందరంగా తీర్చిదిద్ది హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి తెలిపారు.**

**4. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఈరోజు శ్రీ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు.**

**5. ఆసియా కప్ టీ-20 టోర్నీలో భారత క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది.**

===========================

స్వదేశీ కొనుగోళ్ల ద్వారా దేశం ఆర్థిక స్వావలంబన సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మన్ కీ బాత్, మనసులోని మాట కార్యక్రమం 126వ సంచికలో పలు అంశాలపై ఆకాశవాణి ద్వారా ప్రధానమంత్రి నిన్న ప్రసంగించారు. పండుగల సమయంలో పరిశుభ్రత ఇళ్లకే పరిమితం కాకుండా వీధులు, పొరుగు ప్రాంతాలు, గ్రామాలకు విస్తరించాలని సూచించారు. రానున్న పండుగలను స్వదేశీ ఉత్పత్తులతో జరుపుకోవాలని వోకల్ ఫర్ లోకల్‌కు ప్రాధ్యామివ్వాలని ప్రధానమంత్రి కోరుతూ,

వాయిస్ 24 సెకన్లు

కాగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ ప్రసంగంపై ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది.

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లో వరద నిర్వహణ వ్యవస్థ ద్వారా నీటి వనరులను పూర్తిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రంలో నదీ ప్రవాహాలు, జలాశయాలలో నీటి నిల్వలపై ముఖ్యమంత్రి

నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహాలను అంచనా వేస్తూ...అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

---------------------------

మూసీ నదిని సుందరంగా తీర్చిదిద్ది హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ముఖ్యమంత్రి గత సాయంత్రం ప్రారంభించారు. అలాగే అంబర్‌పేటలో 14.16 ఎకరాల విస్తీర్ణంలో హైడ్రా పునరుద్ధరించిన బతుకమ్మకుంటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవ్యాప్తంగా 4 వేల 739 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం 45 మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం చేపడుతోందని చెప్పారు. మూసీ నదితో పాటు హైదరాబాద్‌లోని చెరువులు, కాలువల సంరక్షణకు ప్రాధాన్యమిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల తగ్గింపు దిశగా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. బాపట్ల జిల్లా అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. విద్యుత్ రంగంలో సంస్కరణల ద్వారా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేస్తూ

వాయిస్ 30 సెకన్లు

---------------------------

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఈరోజు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో తెల్లావారుజామున 2 గంటలనుంచే అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ రోజు 3 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, రద్దీకి తగిన భద్రత ఏర్పాట్లు చేశామని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ సిపి రాజశేఖర్ బాబు తెలిపారు.

ఇదిలా ఉండగా శ్రీశైలంలో దసరా మహోత్సవాలలో భాగంగా గత రాత్రి శ్రీభ్రమరాంబికాదేవి కాళరాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

మరోవైపు తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు వెన్నముద్దల బతుకమ్మను నిర్వహిస్తున్నారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. అందులో భాగంగా జన్ ధన్ యోజన గురించి